క్లుప్తంగా

రాష్ట్రస్థాయిలో మహిళల సత్తా



శాయంపేట: ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల్లో శాయంపేట గ్రామ మహిళలు సత్తా చాటారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి తృతీయ బహుమతి గెలుపొందారు. గ్రామానికి చెందిన తుత్తుర్ల శ్వేత, బండారి మహాలక్ష్మీ, రాధారపు శరణ్య, బాసాని లావణ్య, ధనలక్ష్మీ, ఉప్పునూతల చైతన్య, కవిత ఉత్తమ ప్రతిభ కనబర్చి ఛాంపియన్‌షిప్ మెమెంటో, రూ. 3000 నగదు పారితోషికం అందుకున్నట్లు టీం కోచ్ కవిత తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కందగట్ల రవి, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్ వారిని అభినందించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



శ్రీనివాస్ గౌడ్

కమలాపూర్: మండల కేంద్రంలోని లక్ష్మీవెంకటేశ్వర కళామండలి నూతన కార్యవర్గాన్ని కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈటల సమ్మయ్య ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కూనూరి రంజిత్‌కుమార్‌గౌడ్, అధ్యక్షుడిగా పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా పబ్బు రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా జక్కు రాజబోస్‌గౌడ్, కోశాధికారిగా పరకాల వీరస్వామిగౌడ్, సాంస్కృతిక కార్యదర్శిగా తోడేటి పెద్ద సదానందంగౌడ్ ఎన్నికయ్యారు.

గడువు పొడిగించాలి

శాయంపేట: దళిత బంధు దరఖాస్తుల గడువును పొడగించాలని కోరుతూ దళిత సంఘాల నాయకులు స్థానిక ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తికి సోమవారం వినతిపత్రం అందించారు. దళితబంధు దరఖాస్తు చేసుకునే క్రమంలో కులం, ఆదాయం, నివాస పత్రాలను తహసీల్దార్ కార్యాలయం నుంచి తీసుకునేందుకు ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు. స్పందించిన ఎంపీడీఓ ఈనెల 16వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునేందుకు వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, ప్రసాద్, రాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక



శరత్‌బాబు

దామెర: ఫార్మసిస్టు అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దామెర పీహెచ్‌సీలో పనిచేస్తున్న కందకట్ల శరత్‌బాబు నియమితులయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కేంద్ర కమిటీ కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా శరత్‌బాబును వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫార్మసిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషిచేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండల వైద్యాధికారి మంజుల, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ సాహితీ, సిబ్బంది అశోక్ బాబు, శ్రీకాంత్, భాగ్యలక్ష్మీ, మౌనిక అతన్ని అభినందించారు.

చీరల పంపిణీ



కమలాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టీ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) సోమవారం చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పేద, వృద్ధ మహిళలకు, మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2 లక్షల విలువ చేసే చీరెలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో సాయం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు రంగనాథ్, నాగయ్య (ఇన్‌చార్జ్), పీడబ్ల్యూసీ పవన్‌కుమార్, అన్నమ్మ, పుష్పలీల, ఉపాధ్యాయులు, భోజన కార్మికులు పాల్గొన్నారు.

భూమయ్య సేవలు మరువలేనివి

శాయంపేట: కామ్రేడ్ భూమయ్య సేవలు మరువలేనివని కేంద్ర కమిటీ సభ్యుడు పల్లెపు ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పరికరాల భూమయ్య ఆదివారం నాగపూర్‌లో గుండెపోటుతో మృతిచెందగా తన స్వగ్రామమైన నేరేడుపల్లికి మృతదేహాన్ని తరలించారు. ఈ మేరకు ఉపేందర్‌రెడ్డితో పాటు రాష్ట్ర కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి, పెద్దారపు రమేష్, చంచు జగదీశ్వర్, కుంభం సుకన్య, తాండ్ర కళావతి సోమవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. భూమయ్య మృతి కలచివేసిందన్నారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులు

- ఎంపికైన ఆత్మకూరు, క్యాతంపల్లి, తాటికాయలపల్లి జీపీలు
- అవార్డులు ప్రదానం చేసిన మంత్రి దయాకర్, కలెక్టర్ సిక్తా పట్నాయక్



ఆత్మకూరు : సర్పంచ్ రాజుకు అవార్డు అందజేస్తున్న రాష్ట్ర మంత్రి, కలెక్టర్



ధర్మసాగర్ : అవార్డు అందజేస్తున్న మంత్రి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్

ఆత్మకూరు: స్వచ్ఛత సర్వేక్షన్ 2023 అవార్డుకు ఆత్మకూరు గ్రామపంచాయతీ ప్రథమ స్థానంలో నిలిచి ఉత్తమ అవార్డుకు ఎంపికయింది. ఈ సందర్భంగా హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కలెక్టర్ సిక్తాపట్నాయక్ సర్పంచ్ పర్వతగిరి రాజుకు అవార్డు అందించారు. గ్రామపంచాయతీ జనాభా 11,400 ఉండగా, 100 శాతం బహిరంగ మల విసర్జన నిషేదం అమలులో ఉంది. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి, రెండు గుంతలు, చాంబర్ నిర్మాణం, ఇంకుడుగుంతలు నిర్మాణం, పబ్లిక్ టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయడంతో పాటు కమ్యూనిటీ సోక్‌పిట్‌ల నిర్మాణం పూర్తి చేశారు. ఇళ్ల నుంచి తడి చెత్త, పొడి చెత్త సేకరణ చేసి గ్రామపంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. గ్రామపంచాయతీ పరిశుభ్రత, అభివృద్ధికి తగిన గుర్తింపు లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ పర్వతగిరి రాజు, కార్యదర్శి మేడ యాదగిరి, పాలకవర్గం, సిబ్బందిని గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించారు.

ధర్మసాగర్: మండలంలోని క్యాతంపల్లి, తాటికాయలపల్లి గ్రామాలు జిల్లా స్థాయి స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ అవార్డు 2023 కు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం క్యాతంపల్లి సర్పంచ్ పిన్నపురెడ్డి అవనిజవిప్లవ్‌రెడ్డి, తాటికాయలపల్లి సర్పంచ్ పెసరు రమేష్‌లకు హనుమకొండలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సత్కరించి అవార్డులు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడారు. ఈ అవార్డు రావడంతో గ్రామాల్లో అభివృద్ధి విషయంలో మరింత బాధ్యత పెరిందన్నారు. అవార్డుల రావడం సంతోకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుప్రియ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయం

అందరి సహకారంతోనే..



గ్రామ పంచాయతీ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో స్వచ్ఛతా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ప్రతీ వీధిని పరిశుభ్రంగా ఉంచుతున్నాం. అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛత స్వర్వేక్షన్ అవార్డు లభించింది. గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలి.

- పర్వతగిరి రాజు, సర్పంచ్, ఆత్మకూరు

రేపు సర్వసభ్య సమావేశం

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులు పూర్తి నివేదికతో హాజరు కావాలని సూచించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

కాశిబుగ్గ: మానవ అక్రమ రవాణాను అరికట్టాలని, అది ప్రతీఒక్కరి బాధ్యత అని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ) ఇన్‌స్పెక్టర్ వెంకట్రామ్ సూచించారు. వరంగల్ కమిషనరేట్ ఏహెచ్‌టీయూ ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే గూడ్స్ షెడ్డులో హమాలీ కార్మికులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ పిల్లలు, మహిళలపై దాడులు, వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలను పనులకు పంపవద్దని కోరారు. బడిఈడు పిల్లలను బడులకు పంపించాలన్నారు. ఆపదలో ఉన్న బాలబాలికలు, మహిళల రక్షణకు 100, 1091, 1098, 1930 నంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

సంఘం బలోపేతానికి అందరు సహకరించాలి



మాట్లాడుతున్న అధ్యక్షురాలు స్పందన

దామెర: మహిళా సంఘం బలోపేతానికి అందరూ సహకరించాలని స్వర్ణ తెలంగాణ మండల సమాఖ్య మండల అధ్యక్షురాలు స్పందన కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో 6 వ వార్షికోత్సవ మహిళా సమాఖ్య మహాసభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో మండల కేంద్రంలో నూతన మహిళా సమాఖ్య భవనం నిర్మాణం పూర్తి కానున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గత సంవత్సరం నిర్వహించిన సమాఖ్య సంఘాల లావాదేవీల్లో భాగంగా రూ. 3,12,000 లాభం సమకూరినట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా మండలంలోని సింగరాజుపల్లి, పసరగొండ గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి విజయవంతంగా కొనసాగినట్లు తెలిపారు. అందరి కృషితోనే సంఘం బలోపేతం అవుతుందని, మరింత సహకారం అవసరమని అన్నారు. ఎంపీపీ కాగితాల శంకర్, జెడ్పీటీసీ గరిగె కల్పన కృష్ణమూర్తి, డీపీఎంలు అనిల్, ప్రకాష్, ఏపీఎం యూనీస్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాము, వీఓలు, వీఓఏలు, పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం అపహాస్యం

నయీంనగర్: బీజేపీ తన హిందుత్వ ఏజెండాను అమలు చేసేందుకు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని నవ జనశక్తి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మనోజ్ శంకర్ నెల్లూరు ఆరోపించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ తెలంగాణలో 40 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తోందని, అందులో పరకాల నుంచి జన్ను ప్రమీల, వర్ధన్నపేటలో ఈసంపల్లి వేణు, స్టేషన్ ఘన్‌పూర్‌లో ఈ.శ్రీనివాస్, వరంగల్‌లో కే.సురేష్, బెల్లంపల్లి నుంచి డీ.చేతన్‌కుమార్ పోటీ చేస్తారని వివరించారు. ఇండియా పేరు మార్పు వెనుక సంఘ్ పరివార్ రాచరిక భావజాలం దాగి ఉందని విమర్శించారు. సీఎం కేసీఆర్ రూ.లక్షల కోట్ల అవినీతి చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు ఓటు వేసేముందు ఆలోచించాలన్నారు.

దరఖాస్తుదారులకు రూ. 5లక్షలు ఇవ్వాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి

పరకాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ రూ.5 లక్షలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి డిమాండ్ చేశారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏళ్ల నుంచి ఎలాంటి అభివృద్ధి పనులు చేసిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా కొకొండలో యువకులు దళితబంధు, గృహలక్ష్మి రాలేదని నిలదీశారని, ఇలాంటి నిలదీతలు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో జరుగుతాయని హెచ్చరించారు. తన అనుచరులకే సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. ఎమ్మెల్యే మాత్రం వేల ఎకరాల భూములు సంపాదించి బాగుపడ్డారని ఆరోపించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ పార్టీ మొట్టమొదటగా ఓడిపోయేది పరకాల నియోజకవర్గమే అన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయని, రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలిచి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన మరుక్షణంలోనే జర్నలిస్టులకు 240 గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్‌లాల్, జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సీనియర్ నాయకులు పిట్ల వీరస్వామి, దుబాసి వెంకటస్వామి, సోషల్ మీడియా కో కన్వీనర్ మొలుగూరి సాయితరుణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు పాలకుర్తి ప్రతాప్, కానుగుల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ల ఆందోళన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకే మంజూరు చేస్తున్నారని బీజేపీ కౌన్సిలర్లు, నాయకులు ఆరోపించారు. పథకం విధి, విధానాలను అధికారులు తెలియజేయలని కోరుతూ సోమవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు, ఇళ్లు లేని వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం నేడు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు వరంగా మారిందని ఆరోపించారు. గృహలక్ష్మి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ బీఆర్‌ఎస్‌కు ఓటేస్తేనే గృహలక్ష్మి ఇళ్లు మంజూరు అవుతుందని ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు అర్హులను గుర్తించి పారదర్శకంగా ఎంపిక చేపట్టాలని సూచించారు. పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, ప్రధాన కార్యదర్శి నిరంజన్ పాల్గొన్నారు.

పర్మనెంట్ చేసేవరకూ ఉద్యమిస్తాం



అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న సీఐటీయూ, రైతు సంఘం నాయకులు

ఐనవోలు: తమను పర్మనెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించే వరకూ ఉద్యమిస్తామని అంగన్‌వాడీ ఉద్యోగులు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సమ్మె చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. సమస్యలపై రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆర్థిక మంత్రి హరీష్‌రావుతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ఇప్పటి వరకూ పరిష్కరించలేదని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోని పక్షంతో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పూజారి రమాదేవి, సమ్మక్క, రాజేశ్వరి, కోల శ్రీలేఖ, బజ్జూరి హైమావతి పాల్గొన్నారు. కాగా సీఐటీయూ ఉపాధ్యక్షుడు జీవీ ప్రభాకర్‌రెడ్డి, రైతుసంఘం నాయకుడు బండి పర్వతాలు మద్దతు పలికారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి

న్యూశాయంపేట: కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని జమాతే ఇస్లామీ హింద్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఇన్‌చార్జ్ మిర్జా హుస్సేనీ బేగ్ సూచించారు. నగరంలోని ఉర్సులో హ్యూమెన్ వెల్ఫేర్ సెంటర్‌లో 8వ బ్యాచ్ కుట్టుశిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. జేఐహెచ్ ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అలీం, మహ్మద్ ఉమర్, అబ్దుల్ జబ్బార్, సయ్యద్ అజరుద్దీన్ పాల్గొన్నారు.

కమీషన్ వ్యాపారులపై చర్య తీసుకోవాలి



వరంగల్: వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో కొందరు కమీషన్ వ్యాపారులు వర్తక సంఘం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా మార్కెట్ అధికారులతో కుమ్మక్కై టెండర్ల పేరుతో అక్రమ దందాకు పాల్పడుతున్నారని, వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు కోరారు. ఈ మేరకు వరంగల్ జేడీఎం, ప్రస్తుత మార్కెట్ కమిటీ పర్సన్ ఇన్‌చార్జ్ మల్లేషం, డీడీఎం అజ్మీరా రాజునాయక్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు బాపిపాక రమేష్, కుమారస్వామి, సంపత్‌కుమార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికలు జీవన నైపుణ్యాలు కలిగి ఉండాలి



మాట్లాడుతున్న కోర్స్ డైరెక్టర్ సునిత

ధర్మసాగర్ : కౌమార దశలోని బాల, బాలికలు జీవన నైపుణ్యాలు కలిగి ఉండాలని సమగ్రశిక్ష కోర్స్ డైరెక్టర్ జీఈసీఓ సునిత అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో యూనిసెఫ్ వారి ఆర్థిక సాయంతో సమగ్రశిక్ష ద్వారా జీవన నైపుణ్యాలు, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెప్టెంబర్ 4, 5 వ తేదీల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన శిక్షణలో జిల్లా నుంచి ముగ్గురు సీఆర్‌టీలు పాల్గొని శిక్షణ పొంది జిల్లా స్థాయిలోని అన్ని కేజీబీవీల్లో 6, 7, 8 వ తరగతి బోధిస్తున్న టీచర్లకు ఈ నెల 11వ తేదీన నుంచి 19 వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కౌమార దశలోని బాల, బాలికలకు తామంతట తామే సమస్యను పరిష్కరించుకునే నైపుణ్యాన్ని పెంపొందించడం, జీవితాన్ని సమర్థవంతంగా కొనసాగించేందుకు అంతర్గత నైపుణ్యాన్ని అభివృద్ధి పరిచేందుకు పలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠాలు బోధించే సమయంలో బాలి, బాలికలకు జీవన నైపుణ్య అంశాలను సూచించాలని టీచర్లకు తెలిపారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఆర్‌పీ శోభ, ఊర్మిళ, కల్పన, కేజీబీవీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కేంద్రం నిర్లక్ష్యం వీడాలి

హన్మకొండ: ఎస్సీ వర్గీకరణకు అన్ని వర్గాలు మద్దతు ఇస్తున్నా కేంద్రం మాత్రం జాప్యం చేయడం అన్యాయమని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోరిక ఈశ్వర్‌సింగ్ నాయక్, సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాంబయ్య యాదవ్ అన్నారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇన్‌చార్జ్ చంద్రమౌళి మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు సుకుమార్ మాదిగ, గంగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' లబ్ధిదారుల భూమిపూజలు



నడికూడ: ముగ్గు పోస్తున్న సర్పంచ్



దామెర : భూమిపూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

దామెర: మండలంలోని దుర్గంపేట్‌లో గృహలక్ష్మి పథకానికి ఎంపికైన లబ్ధిదారులు గృహ నిర్మాణం కోసం సోమవారం భూమిపూజ (ముగ్గు) చేశారు. గ్రామంలో పురాణం సరోజన వీరస్వామి, పురాణం నర్సమ్మ బుచ్చయ్య, గద్దం శ్రీలత రవి, మేకల సమ్మక్క నర్సయ్య, గుర్రం చందన రాజేష్, ఎస్‌కే హిమామ మహమూద్ గృహలక్ష్మి పథకానికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించేందుకు భూమి పూజ చేయగా ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు గండు రాము హాజరై మాట్లాడారు. గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పురాణం రాజేశ్వరి ఈశ్వర్, ఎంపీఓ నాగరాజు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

నడికూడ: సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి ఎంపికైన లబ్ధిదారులు సోమవారం భూమిపూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. మండల కేంద్రంలో సర్పంచ్ ఊర రవీందర్‌రావు భూమిపూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ గొప్ప వరం

రామన్నపేట: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చికిత్స అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) గొప్ప వరంలాంటిదని ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కలలత సూపర్‌బజార్‌లో సోమవారం పంపిణీ చేశారు. పేదల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. 14మందికి రూ.16 లక్షల విలువగల చెక్కులను అందజేశారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి

హసన్‌పర్తి: పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశించారు. 56వ డివిజన్ సుభాష్‌నగర్‌కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించి మాట్లాడారు. నాణ్యతా ప్రమాణాల్లో రాజీ లేకుండా పనులు చేపట్టాలన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT WARANAL
O.S.No.671 of 2018

Between
Bank of India, Warangal Branch
Rep., by it's GPA holder ...Plaintiff
And
Mr.Gampa Sudheer
& another ....Defendant

To,
D.1. Gampa Sudheer, S/o.Shankar, Pro. M/s. Dwarakamai Medical & General Stores, R/o. H.No.10-5-106, Near: Hanuman Temple, Girmajipet, Warangal.

Please take summons that the above suit is posted to 04-10-2023 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 04-10-2023 by 10-30 A.M. in person or through an Advocate to answer the claim, failing which the matter will be heard and decided in your absence.

07-09-2023

//By Order of the Hon'ble Court//
Sd- Bh.Nageswara Rao, Advocate
16-4-1114, Shiva Nagar, Warangal.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం



అరెస్టయిన ఆశ కార్యకర్తలు

ఎల్కతుర్తి: తమ హక్కుల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాద్ నిరసన కార్యక్రమానికి వెళ్తున్న ఆశవర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బీజేపీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప అన్నారు. చలో హైదరాబాద్ నిరసన కార్యక్రమానికి వెళ్తున్న ఎల్కతుర్తి, గోపాల్‌పూర్ పీహెచ్‌సీల పరిధిలోని ఆశ కార్యకర్తలను స్థానిక పోలీస్‌లు సోమవారం అరెస్టు చేశారు. వీరికి మండల బీజేపీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు స్వరూప సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పనికి తగిన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం సాయంత్రం వారిని స్వంతపూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో ఇసంపెల్లి రజిత, జంపాల రాధిక, రమ, సంధ్యా, సురేఖ, హసీన, నీరజ, నర్మద, శ్రీలత, శైలజా, శారధ, రాజేశ్వరి, కవిత, భాగ్యలక్ష్మీ, లత, దేవేంద్ర, సునంద ఉన్నారు.

వైభవోపేతంగా రత్నగిరి జాతర



జాతరకు పోటెత్తిన భక్తులు

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం రత్నగిరి జాతర సోమవారం వైభవోపేతంగా జరిగింది. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి టెంకాయలు సమర్పించారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగా పండేలా చూడు స్వామి అంటూ వేడుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ వంగ సురేష్, ఎంపీటీసీ మహ్మద్ అలీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి పంచాయతీరాజ్ సేవలు



కార్యాలయం ప్రారంభిస్తున్న డీపీఓ శంకరయ్య

ఆత్మకూరు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ సబ్‌డివిజనల్ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి శంకరయ్య సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పంచాయతీరాజ్ సేవలను విస్తృతస్థాయిలో అందిచేందుకు కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సబ్‌డివిజన్ కార్యాలయంలో అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్నా కార్యాలయానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈలు దయాకరాచారి, అజయ్‌కుమార్, బాబురావు, డీఈ లింగారెడ్డి, ఆత్మకూరు, దామెర ఎంపీపీలు మార్క సుమలత, శంకర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈలు లత, శ్రీనివాస్ పాల్గొన్నారు.